క్లుప్తంగా

నూతన కార్యవర్గం ఎన్నిక

చిట్యాల: పట్టణంలో ప్రమోద సాహితి వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి కోమటిరెడ్డి రవీందర్‌రెడ్డి అధ్యక్షతన ఆదివారం ఆ సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2025–27 సంవత్సరానికిగాను నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా కందిమళ్ల కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులుగా సిలివేరు నరసింహ, అద్దెల లక్ష్మారెడ్డి, ప్రధానకార్యదర్శిగా తాడూరి చంద్రం, కోశాధికారిగా సిలివేరు కృష్ణ, కార్యదర్శులుగా జిట్ట రాజు, సోమిరెడ్డి శంకర్‌రెడ్డి, సిలివేరు యాదగిరి, నర్రా భిక్షంరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా దాసరి శ్రీరాములు, పిల్లలమర్రి కృష్ణ, కాసుల ఆంజనేయులు, కంచి రవికుమార్, సలహాదారులుగా కుకుడాల గోవర్ధన్, కోమటిరెడ్డి రవీందర్‌రెడ్డి, సాగర్ల సత్తయ్య, పగిడిపాటి నర్సింహ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా కుకుడాల గోవర్ధన్ వ్యవహరించారు.

నిషేధం ఎత్తివేయాలి

నల్లగొండ టూటౌన్: ఉస్మానియా యునివర్సిటీలో ఎలాంటి ఆందోళనలు చేయవద్దని ప్రభుత్వం ఆదేశాలు జారీచేయడం అంటే తెలంగాణ ఉద్యమాన్ని అవమాన పరచడమే అని బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున అన్నారు. ఆదివారం నల్లగొండ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిషేధం ఎత్తేయకపోతే రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల విద్యార్థులతో కలిసి ఉస్మానియా యూనివర్సిటీని ముట్టడిస్తామని హెచ్చరించారు. సమావేశంలో నోముల క్రాంతికుమార్, లింగస్వామి గౌడ్, గంట కిరణ్, గణేశ్, శంకర్, రాజు, వెంకన్న, శ్రీశైలం పాల్గొన్నారు.

సత్రాల నిర్మాణానికి శంకుస్థాపన

శాలిగౌరారం: మండలకేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం వద్ద తన తల్లిదండ్రులు చాడ వెంకట్రాంరెడ్డి–భారతమ్మ జ్ఞాపకార్థం సత్రాల నిర్మాణానికి ఆర్‌ఎస్‌ఎస్ తెలంగాణ రాష్ట్ర సంఘటన్ అధ్యక్షుడు మండలంలోని తిరుమలరాయునిగూడెంకు చెందిన చాడ రమేశ్‌చందర్‌రెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు శేష భట్టర్ రత్నమాచార్యులు, నర్సింహాచార్యులు, జగన్మోహనాచార్యులు, స్థానిక పురోహితుడు రామడుగు వెంకట్రామశర్మ పాల్గొన్నారు.

17, 18 తేదీల్లో కలెక్టరేట్ ముట్టడి

చిట్యాల: అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 17, 18వ తేదీల్లో కలెక్టరేట్ ముట్టడి నిర్వహించనున్నట్లు సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ పేర్కొన్నారు. చిట్యాలలో ఆదివారం అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల సంయుక్త సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు దాడి అరుణ, పైళ్ల పద్మ, దాచెపల్లి జ్యోతి, కొత్తపల్లి అపర్ణ, కోమటిరెడ్డి కృష్ణవేణి, గీత, సునిత, అలివేలు, మంగ, కోనేటి మమత, కనకమ్మ, జాయేద పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

చిట్యాల: పట్టణానికి చెందిన శ్రీసాయినాథ్ మొబైల్స్ నిర్వాహకుడు బానుక ఉదయ్ భువనగిరి రోడ్డులో బస్‌స్టేషన్ ఎదురుగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం ఆయన తల్లి రేఖ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయ్ మాట్లాడుతూ తన తండ్రి మహేష్, అన్నయ్య భానుచందర్ జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

కళాకారులకు డప్పులు బహూకరణ




దప్పు అందజేస్తున్న గుండా శ్రీనివాసులు

శాలిగౌరారం: మండలంలోని గురుజాల గ్రామానికి చెందిన 25మంది డప్పు కళాకారులకు ఆ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గుండా శ్రీనివాసులు తన తల్లిదండ్రులు గుండా కిష్టయ్య–అనసూయ జ్ఞాపకార్థం ఆదివారం డప్పులను బహూకరించారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

చండూరు : తుమ్మలపల్లి గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం జరిగిన రథోత్సవంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



రథాన్ని లాగుతున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

మొండి బకాయిలపై నజర్..!

- రెడ్ నోటీసులు జారీ చేసిన నీలగిరి మున్సిపల్ అధికారులు
- ఆస్తులు జప్తు చేసేందుకు సన్నద్ధం
- ప్రత్యేక బృందాల ఏర్పాటు

నల్లగొండ టూటౌన్ : పట్టణంలో వంద శాతం ఆస్తి పన్ను వసూలు చేయాలనే లక్ష్యంతో నీలగిరి మున్సిపల్ అధికారులు మొండి బకాయిలపై నజర్ పెట్టారు. ఈ నెలాఖరు వరకు ఆస్తి పన్ను వసూలు చేసేవిధంగా మున్సిపల్ ఉద్యోగులను ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. 16 బృందాల్లో 98 మంది ఉద్యోగులు ఆస్తి పన్ను వసూలు కోసం నల్లగొండ పట్టణంలోని 48 వార్డుల్లో గల అన్ని కాలనీల్లో కలియదిరగనున్నారు. ప్రతి ఇల్లు, వాణిజ్యం సముదాయం దగ్గరికి వెళ్లి ఆస్తి పన్ను వసూలు చేయాలని ఉద్యోగులకు దిశా నిర్దేశం చేశారు.

మొండి బకాయిదారులకు రెడ్ నోటీస్‌లు..

నీలగిరి మున్సిపాలిటీ వాస్తవ ఆస్తి పన్ను ఏడాదికి రూ.17 కోట్ల నుంచి రూ.18 కోట్ల వరకు ఉంటుంది. ఈ ఏడాది ఆస్తి పన్నులో ఇప్పటికే రూ.12 కోట్లు వసూలయింది. కానీ పదేళ్ల కిందట రికార్డుల్లో చోటుచేసుకున్న పొరపాట్ల కారణంగా ఆస్తి పన్ను రూ.48 కోట్లు అని ఆన్‌లైన్‌లో చూపెడుతోంది. ఆన్‌లైన్ లెక్కల ప్రకారం ఇప్పటివరకు 27 శాతం పన్ను వసూలయింది. ఇక మొండి బకాయిదారులు మున్సిపాలిటీ సిబ్బందిని ఖాతరు చేయకపోవడంతో ఇప్పటికే 1200 మందికి రెడ్ నోటీసులు జారీ చేశారు. పాత బకాయిలు చెల్లించకుండా రాజకీయ పైరవీలు చేసి కొందరు ఏళ్ల తరబడి ఆస్తి పన్ను చెల్లించకుండా మొండికేస్తున్నారు. ఇలా దాదాపు రూ.36 కోట్ల ఆస్తి పన్ను బకాయి పడింది. వీరందరు సాధారణ నోటీస్‌లకు స్పదించకపోవడంతో అధికారులు రెడ్ నోటీసులు జారీ చేశారు.



ఉరుకులు.. పరుగులు పెడుతున్న సిబ్బంది..

ఆస్తి పన్ను చెల్లించకుండా దర్జాగా వ్యాపారం చేస్తున్న ఈ మొండి బకాయిదారుల ఆస్తులను జప్తు చేయడానికి మున్సిపల్ యంత్రాంగం సిద్ధం అవుతోంది. పానగల్ సమీపంలోని ఓ పీవీపీ పైపుల కంపెనీ రూ.13లక్షలు, ఓ పార్‌బాయిల్డ్ రైస్ మిల్ రూ.18 లక్షలు, పద్మావతీకాలనీలోని ప్రైవేట్ పాఠశాల రూ. 1.19 కోట్లు, ఓ ఉద్యోగుల సంఘం భవనం రూ. 45లక్షలు, ఓ సొసైటీ దుకాణాలు రూ.15లక్షలు, బస్టాండ్ సమీపంలోని ఓ పార్టీ కార్యాలయం రూ. 40 లక్షలు మొండి బకాయిలుపడ్డారు. మున్సిపాలిటీకి రావాల్సిన రూ.36 కోట్లలో అన్ని వాణిజ్య సముదాయాల వారే లక్షల్లో బకాయి పడిన వారిలో ఉన్నారు. మున్సిపల్ ఉన్నతాధికారుల నుంచి ఆదేశాల మేరకు ఆదివారంలోగా ఆస్తి పన్ను చెల్లించకుంటే ఈ మొండి బకాయిదారుల ఆస్తులను జప్తు చేయనున్నారు. మున్సిపల్ శాఖ రాష్ట్ర ఉన్నతాధికారులు వంద శాతం పన్ను వసూలు చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో నీలగిరి మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఉరుకులు, పరుగులు పెడుతున్నారు.

18 మంది ఆస్తుల జప్తు..

ఆస్తి పన్ను చెల్లించకుండా నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్న 18 మంది ఆస్తులను మున్సిపల్ అధికారులు జప్తు చేశారు. మొండి బకాయిల వసూలుపై ఎంత ఒత్తిళ్లు వచ్చినా వెనక్కి తగ్గకుండా వంద శాతం చేయాలని మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ ఉద్యోగులకు ఆదేశాలు జారీ చేశారు. ఆస్తి పన్నులో వెనుకపడితే మున్సిపల్ కమిషనర్లకు మెమోలు జారీ చేస్తామని మున్సిపల్ ఉన్నతాధికారులు హెచ్చరించిన విషయం తెలిసిందే. దాంతో వంద శాతం ఆస్తి పన్ను వసూలు లక్ష్యంగా మున్సిపల్ సిబ్బంది ఉదయాన్నే బకాయిదారుల వద్దకు వెళ్తున్నారు.

బకాయి చెల్లించకుంటే జప్తు చేస్తాం

ఆస్తి పన్ను బకాయి పడిన వారు వెంటనే పన్ను చెల్లించి రశీదు పొందాలి. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రెడ్ నోటీస్‌లు జారీ చేశాం. ఇక పన్ను చెల్లించకుండా ఉంటే బకాయి పడిన వారి ఆస్తులు జప్తు చేస్తాం. జప్తు దగ్గరికి తెచ్చుకోకుండా పన్ను చెల్లించండి.

– సయ్యద్ ముసాబ్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్

సెలవు రోజుల్లో కౌంటర్లు..

ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం వంద శాతం ఆస్తి పన్ను వసూలు చేయాలి. సెలవు రోజుల్లో కూడా మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు తెరిచే ఉంటాయి. బకాయిదారుల ఇంటికి ఉద్యోగులు రాగానే ఆస్తి పన్ను చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలి.

– శివరాంరెడ్డి, మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్

సత్యసాయి సేవా సమితి సేవలు అభినందనీయం

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : సత్యసాయి సేవా సమితి సేవలు అభినందనీయమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో భాగంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ సహకారంతో ఆదివారం నకిరేకల్ పట్టణంలోని సత్యసాయి మందిరంలో హైదరాబాద్ శంకర్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా 99 మందికి ఉచితంగా కంటి పరీక్షలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గాజుల సుకన్య శ్రీనివాస్, సేవా సమితి కన్వీనర్ గర్రె శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడే దేవరశెట్టి శ్రీనివాసులు, సభ్యులు మిట్టపల్లి యాదగిరి, పారేపల్లి రంగయ్య, చిలుకూరి లక్ష్మీనర్సయ్య, గర్రె నాగమణి, రజని, లీలావతి, నాగవల్లి, వైద్యులు శ్రీవర్ష తదితరులు పాల్గొన్నారు.



వైద్యశిబిరంలో మాట్లాడుతున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

పొట్టి శ్రీరాములుకు నివాళి



పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వాసవి క్లబ్ ప్రతినిధులు

నకిరేకల్ : వాసవి క్లబ్, వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు గుడిపాటి రవి, కపుల్స్ క్లబ్ అధ్యక్షుడు తేలుకుంట్ల రాజు, వజ్రపు సంతోష్‌కుమార్, ప్రతినిధులు రేపాల మనోజ్, బాలాజీ, సత్యనారాయణ, గుండా నరేందర్, ఉప్పల సంతోష్, బచ్చు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం నాయకురాలికి నివాళి

కేతేపల్లి: కాసనగోడు గ్రామంలో సీపీఎం సీనియర్ నాయకురాలు చెరుకు జానమ్మ(85) అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం ఆమె మృతదేహాన్ని సీపీఎం నాయకులు సందర్శించి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ చినవెంకులు, పార్టీ మండల కార్యదర్శి సీహెచ్.లూర్థుమారయ్య పాల్గొన్నారు.

పలువురికి సన్మానం

నల్లగొండ టూటౌన్: సమాజంలో ఆరోగ్యము, విద్య, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తున్న సామాజిక సేవా కార్యకర్తలను ఆదివారం సోమేపల్లి సోమయ్య స్మారక సేవ అధ్యయన సంస్థ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలో సన్మానించారు. కార్యక్రమంలో దక్షిణ మధ్య క్షేత్ర సేవ ప్రముఖ్ ఆదరణీయ ఎక్క చంద్రశేఖర్, పల్‌రెడ్డి రామ్‌రెడ్డి, సంస్థ కార్యదర్శి నాగ శేఖర్, క్షేత్ర ప్రచార ప్రముఖ గొట్టముక్కల భాస్కర్, హనుమంతరావు, గార్లపాటి వెంకటయ్య, ఇటికాల కృష్ణయ్య, నన్నూరి రాంరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా బొడ్రాయి వార్షికోత్సవం



బోనాలతో వెళ్తున్న మహిళలు

కనగల్: మండలంలోని జి ఎడవెల్లి గ్రామపంచాయతీ పరిధి మదనాపురంలో బొడ్రాయి తృతీయ వార్షికోత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై బోనాలతో బొడ్రాయి వద్దకు చేరుకుని నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి గ్రామస్తులు ఎన్న సుధాకర్ రెడ్డి, ఎన్న జనార్దన్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పోయే సత్యనారాయణరెడ్డి, కోయ ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



శాలిగౌరారం: సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు



రామగిరి(నల్లగొండ): సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని అక్కినపల్లి ప్రభుత్వ జెడ్పీహెచ్‌ఎస్‌లో 1990 నుంచి 1994 సంవత్సరం వరకు పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం కసిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వంగాల అనిల్‌రెడ్డి, పూర్వ విద్యార్థులు బందారు సుధాకర్‌రెడ్డి, ఎస్ కె జహంగీర్, పున్న అరుణ, వందనపు సుమతి, కాసర్ల రమాదేవి, బేబీ కంబమ్మ, ఊర్మిళ, శ్రీనివాసరెడ్డి, తడిసిన భూపాల్‌రెడ్డి, కొండూరు యాదగిరిరెడ్డి, కోణం జయరాం తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం: మండల కేంద్రంలోని విజ్ఞానజ్యోతి ఉన్నత పాఠశాలలో 2006–07 విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీ చదివిన విద్యార్థులు ఆదివారం స్థానిక ఓ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా నాడు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులు బుడిగె శ్రీనివాసులు, కొయ్యడ శివశంకర్, పడాల అంతయ్య, సుబ్రహ్మణ్యశర్మ, వీరయ్య, స్వామి, సత్యనారాయణ, శశిధర్ రెడ్డి, ఖాజా, అరుణ, రజిత, లక్ష్మి, రేఖలను ఘనంగా సన్మానించారు.

నిరాహార దీక్షలను జయప్రదం చేయాలి

కట్టంగూర్ : గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పోరుబాట కార్యక్రమంలో భాగంగా కట్టంగూర్‌లో ఈ నెల 24వ తేదీ నుంచి 26వ తేదీ వరకు నిర్వహించనున్న నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో నిర్వహించిన సీపీఎం మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, చిలుముల రామస్వామి, జాల రమేష్, కట్ట బక్కయ్య, గుడుగుంట్ల రామకృష్ణ, రవీంద్రాచారి, చిలుకూరి సైదులు, ఉట్కూరి శ్రీను పాల్గొన్నారు.

విద్యా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

మునుగోడు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు యువత ఐక్యం కావాలని డీఎఫ్‌ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లం మహేష్ కోరారు. ఆదివారం మునుగోడులో జరిగిన డీవైఎఫ్‌ఐ మండల 9వ మహాసభకు ఆయన హాజరై మాట్లాడారు. గ్రామాల్లోని యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి, మిర్యాల భరత్‌కుమార్, సీఐటీయూ మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు పగిళ్ల పరమేష్, యాదయ్య, బొడ్డుపల్లి నరేష్, గణేశ్, సిద్దిక్, శివ, లింగస్వామి, శ్రీను, వెంకటేష్ పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

చండూరు (గట్టుప్పల్) : గట్టుప్పల్ మండల కేంద్రంలో విద్యుత్ లో ఓల్టేజీ కారణంగా పంటలు ఎండిపోతున్నాయి. దీంతో తమకు అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని ఇటీవల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నామని జగన్నాథంతోపాటు రైతులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని కలిసి వినతిపత్రం చేశారు. స్పందించిన ఎమ్మెల్యే.. గట్టుప్పల్‌లో అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. దీంతో విద్యుత్ అధికారులు ఆదివారం 50 హెచ్‌పీ ట్రాన్స్‌ఫార్మర్ బిగించారు. దీంతో ఈ ప్రాంత రైతులకు లో వోల్టేజీ సమస్య పరిష్కారమైంది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నామని జగన్నాథం, సామల యాదయ్య, కర్నాటి లింగయ్య, రైతులు వావిళ్ళ వెంకటయ్య, గంట శ్రీశైలం, దాస్, చిలువేరు అంజయ్య, రామచంద్రం, భిక్షమయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

పిరమిడ్ వార్షికోత్సవం

రామగిరి(నల్లగొండ): గణేశ పిరమిడ్ మొదటి వార్షికోత్సవాన్ని ఆదివారం నల్లగొండ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్పిరిచువల్ సొసైటీస్ ఆధ్వర్యంలో బోయవాడ నుంచి మెగా శాకాహార ర్యాలీ, ధ్యాన సభ నిర్వహించారు. కార్యక్రమంలో మునాసు శివనాగరాజు, పాంపాటి శ్రీనివాస్, గాలి శ్రీనివాసులు, బచ్చు చంద్రశేఖర్, ధనలక్ష్మి, దామోదర మహాస్వామి, వెంకట్, అల్లాని వాసు, అంజయ్య, జగదీశ్వర్ రెడ్డి భూసాని, అనంతుల సత్యనారాయణ, జొన్నాదుల సతీష్ బాబు, ఈటి శివకుమార్ కొడిమాల, గౌతమి రెడ్డి, పద్మ చెరుకుపల్లి దేవరకొండ, బూరుగు లత, లక్ష్మి, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

చివరి భూములకూ సాగు నీరు అందిస్తాం

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



తిప్పర్తి : మామిడాల గ్రామంలో చెరువును పరిశీలిస్తున్న మంత్రి కోమటిరెడ్డి



శంకర్‌నాయక్‌ను ఆలింగనం చేసుకుంటున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

తిప్పర్తి : ఏఎమ్మార్పీ కాలువల ద్వారా ఆయకట్టు చివరి భూముల వరకు సాగు నీరు అందిస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం తిప్పర్తి మండలంలోని మామిడాల గ్రామంలోని పెద్ద చెరువును కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా డీ–40 ప్రధాన కాలువ కింద ఉన్న ఎల్ 11 మైనర్ కాలువ ద్వారా మామిడాల పెద్ద చెరువు నింపడానికి గ్రామానికి చెందిన రైతు అభ్యంతరం తెలుపుతున్నాడని అధికారులు మంత్రికి తెలిపారు. దీంతో మంత్రి వెంటనే సంబంధిత రైతు పురుషోత్తంరావుతో ఫోన్‌లో మాట్లాడారు. కాలువ తవ్వేందుకు సహకరించాలని కోరారు. అందుకు రైతు అంగీకారం తెలపడంతో వెంటనే కాలువ తవ్వకం పనులు పూర్తి చేసి మామిడాల పెద్ద చెరువును నిరపాలని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులకు సూచించారు. పూర్తిస్థాయిలో కాలువ తవ్వే వరకు తాత్కలికంగా చెరువుకు నీరు వచ్చేలా చర్యలు చేపటాల్లని ఆర్డీఓను, ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.

నిరుపేద మహిళకు సాయం

మామిడాల గ్రామంలో ఇల్లులేక చెరువు సమీపంలో పూరి గుడిసె ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్న మహిళ ముత్తం రాజేశ్వరిని మంత్రి పరామర్శించారు. ఆమెకు ఇందిరమ్మ ఇళ్ల వెంటనే మంజూరు చేయాలని స్థానిక ఎంపీడీఓను ఆదేశించారు. తక్షణ సాయంగా రూ.50వేలు అందించి తాత్కాలికంగా రేకుల షెడ్డు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, ఆర్డీఓ అశోక్‌రెడ్డి, ఆర్ అండ్‌బీ డీఈ గణేశ్, నాయకులు జూకూరి రమేష్, మాజీ ఎంపీపీ నాగులవంచ విజయలక్ష్మిలింగారావు, పాశం సంపత్‌రెడ్డి, బద్దం సుధీర్, పాదూరి శ్రీనివాస్‌రెడ్డి, అంబేద్కర్, ఈదయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మంత్రి సాయం

నల్లగొండ: పట్టణంలోని 20వ వార్డుకు చెందిన కొత్త అశోక్‌గౌడ్ ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు గుమ్మల మోహన్‌రెడ్డి, బుర్రి శ్రీనివాస్‌రెడ్డి ఆదివానం ప్రజావాణిలో మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి వెంటనే స్పందించి బాధిత కుటుంబ సభ్యులకు రూ.లక్ష ఆర్థికసాయం చేశారు.

ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌కు సన్మానం

ఎమ్మెల్సీగా ఎన్నికైన తర్వాత తొలిసారి నల్లగొండకు వచ్చిన కేతావత్ శంకర్‌నాయక్‌కు ఆదివారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

క్రికెట్ క్లబ్ నెట్ ప్రాక్టీస్ మినీ స్టేడియం ప్రారంభం

నల్లగొండ పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డులో కలెక్టరేట్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్రెండ్లీ క్రికెట్ క్లబ్ నెట్ ప్రాక్టీస్ మినీ స్టేడియంను ఆదివారం రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. మంత్రి క్రికెట్ ఆడుతూ సందడి చేశారు. ఈ సందర్భంగా మంత్రిని నిర్వాహకులు సురేష్ రెడ్డి, వరుణ్, వినోద్ శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు పున్న గణేష్, మిర్యాల యాదగిరి, ఎదుల శ్రీధర్ రెడ్డి, ఉపేందర్, రామ్ రెడ్డి, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

వెయ్యి కోట్ల నిధులతో మరమ్మతు పనులు చేపడతాం



కనగల్ మైల సముద్రం చెరువును పరిశీలిస్తున్న మంత్రి కోమటిరెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి

కనగల్ : ఏఎమ్మార్పీ ప్రధాన కాలువలు, డిస్ట్రిబ్యూటరీల లైనింగ్, మరమ్మతు పనులను రూ.వెయ్యి కోట్ల నిధులతో చేపట్టనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఏఎమ్మార్పీ ఆయకట్టు పరిధిలో కనగల్ మైల సముద్రం చెరువు వద్ద నీటి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం సాగులో ఉన్న పంట పొలాలన్నింటికీ పంటకోత వచ్చేవరకు సాగునీరు అందిస్తామన్నారు. ప్రధాన కాలువ లైనింగ్ చేపట్టేందుకు రూ.850 కోట్లు, మరో రూ.350 కోట్లతో డిస్ట్రిబ్యూటరీల మరమ్మతు పనులకు టెండర్లు పిలవనున్నామని తెలిపారు. డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్‌లో తన సొంత నిధులు రూ.90 లక్షలు వెచ్చించి కంపచెట్లు తొలగింపజేసినట్లు పేర్కొన్నారు. అనంతరం డీ–25 కాలువ, 6 ఎల్ కాలువను పరిశీలించి రైతులతో మాట్లాడి కాల్వ చివరి భూములకు సాగునీరు అందుతుందా లేదా అని తెలుసుకున్నారు. ఈ నెల 28న సుమారు రూ.74 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పానుగోడు, నర్సింగ్‌బట్ల, కంచనపల్లి, బక్కసాయికుంట 4 కొత్త లిఫ్టులకు, అలాగే కలెక్టర్ కార్యాలయంలో అదనపు భవనాల నిర్మాణానికి మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. మంత్రి వెంట కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఇరిగేషన్ ఇంజనీర్లు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, ఆర్డీఓ వై.అశోక్ రెడ్డి, డీపీఓ వెంకయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీలు నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, మందడి రాంచంద్రారెడ్డి నాయకులు దేవిరెడ్డి వెంకట్‌రెడ్డి, గుండెబోయిన భిక్షం, కూసుకుంట్ల రాజిరెడ్డి, భారత వెంకటేశం, కేసాని వెంకట్‌రెడ్డి, నర్సింగ్ కృష్ణయ్యగౌడ్, హఫీజ్ పాల్గొన్నారు.

ఎండిపోయిన పంట పొలాల పరిశీలన



నోముల గ్రామంలో ఎండిపోయిన వరిచేను పరిశీలిస్తున్న నాయకులు

నకిరేకల్ : వరి పొలాలు ఎండిపోయిన రైతులకు నష్ట పరిహారం అందించాలని సీపీఎం మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. నకిరేకల్ మండలం నోముల గామంలో సీపీఎం ప్రచార పోరు బాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఎండిపోయిన పంట పొలాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎరుకుల అంజయ్య, గ్యార సైదులు, మర్రి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

రెయిలింగ్ ప్రారంభం

రామగిరి(నల్లగొండ): జిల్లా కేంద్రంలోని బ్రహ్మంగారి గుట్టపై శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయం ఆవరణలో ఉన్న బూరుగు చెట్టుకు నూతనంగా నిర్మించిన రెయిలింగ్‌ను ఆదివారం డీఎస్పీ శివరాంరెడ్డి ప్రారంభించారు. అనంతరం బ్రహ్మంగారి అభిషేకం, ప్రత్యేక పూజలో డీఎస్పీ పాల్గొన్నారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ గౌరవ అధ్యక్షుడు కొండోజు కృష్ణమాచారి, అధ్యక్షుడు దాసోజు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి పెందోట సోము, ఉపాధ్యక్షుడు శ్రీపాద కృష్ణమాచారి, కన్వీనర్ దాసోజు యాదగిరిఆచారి, కో కన్వీనర్ పగిడిమర్రి వెంకటాచారి, కార్యవర్గ సభ్యులు శ్రీనివాసచారి, నరేంద్ర బాబు, కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ అధ్యక్షుడు రాములు, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చింత హరిప్రసాద్, నెహ్రూ, బొల్లునూరు యాదగిరి, నటరాజ్, బాల గురు, శోభారాణి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



డీఎస్పీ శివరాంరెడ్డికి జ్ఞాపిక అందజేస్తున్న విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ సభ్యులు

డంపింగ్ యార్డు ఎత్తివేయాలని నిరసన



నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

చిట్యాల: మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం శివారులో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డును ఎత్తివేయాలని కోరుతూ ఆ గ్రామానికి వివిధ పార్టీల నాయకులు ఆదివారం డంపింగ్ యార్డు వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ డంపింగ్ యార్డులో చెత్తను తగులబెడుతుండడతో వచ్చే పొగ వల్ల గ్రామస్తులు అస్వస్థతకు గురవుతున్నారన్నారు. పలుమార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపోయారు కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు రుద్రావరం లింగస్వామి, బీజేపీ చిట్యాల మున్సిపాలిటీ అధ్యక్షుడు గుండాల నరేష్‌గౌడ్, దామరోజు నాగరాజు, కన్నెబోయిన మురళి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నూతి సైదులు, రుద్రవరం సహదేవులు, సీపీఎం నాయకుడు పాలమాకుల అర్జున్, బీఆర్‌ఎస్ నాయకుడు రుద్రవరం వంశీ తదితరులు పాల్గొన్నారు.